మహిళలకు మరింత దన్ను!

- 10 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు
- మరో 13 క్యాంటీన్ల ఏర్పాటుకూ చర్యలు
- గ్రామీణ, పట్టణ మహిళా సంఘాల సభ్యులు నిర్వహించేలా చర్యలు





సాక్షి, సిటీబ్యూరో: మహిళలను లక్షాధికారులను చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు తీసుకొని చిన్నపాటి వ్యాపారాలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయటంతో పాటు మహిళా సభ్యులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ.. ఆర్థికంగా వారి కుటుంబాలు ఎదిగేలా చిన్నతరహా, కుటీర పరిశ్రమల ఏర్పాటుకు సర్కారు రుణ సదుపాయాన్ని కల్పిస్తోంది. అందులో భాగంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి అధ్వర్యంలో పట్టణ పురపాలక సంఘాల్లో మెప్మా అధ్వర్యంలో ఏడు మహిళా క్యాంటీన్లు, గ్రామీణ ప్రాంతాల్లో సెర్ఫ్ ద్వారా మూడు క్యాంటీన్లు ఏర్పాటు చేసింది. ఇందుకోసం రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పించింది.

◆ దుండిగల్, బోడుప్పల్‌లో రెండు, ఘట్‌కేసర్, జవహర్‌నగర్, నాగారం, కంటోన్మెంట్‌సహా బోడుప్పల్‌లో రెండు మహిళా క్యాంటీన్లు మెప్మా అధ్వర్యంలో ఏర్పడగా, కలెక్టరేట్, సచివాలయం , ఎంసీపల్లిలో సెర్ఫ్ ద్వారా క్యాంటీన్లను మహిళా సంఘాలు ఏర్పాటు చేశాయి.

◆ జిల్లాలో మరో 13 మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. మెప్మా అధ్వర్యంలో పీర్జాదిగూడ, మేడ్చల్, నిజాంపేటలో సెర్ఫ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 10 మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుపై కసరత్తు జరుగుతోంది.

పట్టణాలు, బస్తీల్లోని మహిళలకు ఉపాధి..

మెప్మా అధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలోని జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 10 మున్సిపల్ సర్కిళ్లతోసహా 13 పురపాలక సంఘాల్లో రూ. 51 కోట్లతో ఇందిరా మహిళా శక్తి కింద పట్టణ మహిళలకు ఏడు రకాల చిన్నతరహా, కుటీర పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

◆ నిర్మాణ రంగం, ఈవెంట్ మేనేజ్‌మెంట్, క్యాటరింగ్ సర్వీస్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యక్తిగతంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు కోసం బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తారు.

◆ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటునకు రూ. 10 లక్షల రుణం అందజేయనుంది. ఇందులో 35 శాతం సబ్సిడీ లభించనుంది. పట్టణ మహిళలు చిన్నతరహా, కుటీర పరిశ్రమల స్థాపన కోసం రూ. 3 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు బ్యాంకులు రుణ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుంటోందని మెప్మా పీడీ అనిల్ తెలిపారు.

సెర్ఫ్ అధ్వర్యంలో గ్రామీణ మహిళలకు..

◆ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 3,390 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉండగా ఇందులో 36,782 మంది సభ్యులు ఉన్నారు. ఇటీవల కొత్తగా 64 మహిళా గ్రూపులు ఏర్పాటు కావటంతో 775 మంది సభ్యులు చేరారు. మహిళా సంఘాల అర్హతను బట్టి మహిళలకు వారి ఉపాధి కల్పనకు రూ. 50 వేల నుంచి రూ. 10 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించేలా డీఆర్‌డీఏ చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మూడు మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు కాగా, మరో 10 క్యాంటీన్ల కోసం కసరత్తు చేస్తోంది. అలాగే 250 కోళ్ల పరిశ్రమలు, 16 మీసేవా కేంద్రాలు, 18 కుట్టు మిషన్ కేంద్రాలు, 1697 కుటీర పరిశ్రమల ఏర్పాటు కోసం డీఆర్‌డీఏ అధికార వర్గాలు చర్యలు తీసుకుంటున్నారు.

◆ ప్రధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు, కస్టం హైరింగ్, కుట్టు కేంద్రాలు, పాడి పశువులు, ఫౌల్ట్రీ, సంచార మత్స్య విక్రయ ఔట్ లెట్లు, మిల్క్ పార్లర్స్ ఏర్పాటు చేసేందుకు మండలాల వారీగా డీఆర్‌డీఏ ప్రణాళికలు తయారు చేస్తోంది. ఇప్పటికే మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సాంబశివరావు తెలిపారు. అలాగే జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులకు కూడా డ్రెస్సులు కుట్టించేందుకు డీఆర్‌డీఏ చర్యలు తీసుకుంటోంది. ఆయా యూనిట్లు నెలకొల్పేందుకు అర్హులైన మహిళా గ్రూపులు, మహిళా సభ్యులను ఎంపిక చేసేందుకు త్వరలోనే ఇంటర్వ్యూలు తదితర కార్యక్రమాలపై డీఆర్‌డీఏ దృష్టి సారించినట్లు అధికార వర్గాలు వెల్లడించారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న కరసేవకులు

అల్విన్‌కాలనీ: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో పాపారాయుడు నగర్‌లోని అశోకా గార్డెన్‌లో ఆదివారం విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఆర్ఎస్ఎస్ ఆవిర్భావించి శతాబ్దంలోకి అడుగు పెట్టడంతో కూకట్‌పల్లి బాగ్‌కు చెందిన స్వయం సేవకులు పథ సంచలన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కూకట్‌పల్లి ఆస్‌బెస్టాస్ కాలనీ, పాపారాయుడు నగర్, పాపిరెడి నగర్, ప్రగతినగర్, హనుమాన్ నగర్ తదితర కాలనీల్లో కర సేవకులు ర్యాలీ నిర్వహించారు. పలు కూడళ్లలో వారికి ఆర్ఎస్ఎస్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా అఖిల భారతీయ జనతా పార్టీ నాయకులు మాధవరం కాంతారావు, డాక్టర్ కొరదాల నరేశ్, సురభీ రవీందర్‌రావు, లంగటి నరేందర్ రెడ్డి, దుర్గా ప్రసాద్, కుమార్ యాదవ్, అక్కినపల్లి సాయికుమార్, నర్సింగ్ రావు, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.



కొత్తగా 60 అంగన్‌వాడీ కేంద్రాలు.. 30 క్రష్ సెంటర్లు..!

ప్రభుత్వానికి జిల్లా సంక్షేమశాఖ ప్రతిపాదనలు

- సంక్రాంతి లోగా ప్రారంభించేందుకు సన్నాహాలు
- స్లమ్స్, వెనుకబడిన బస్తీలు, వాడల్లో ఏర్పాటుపై చర్యలు
- బేబీ కేర్ సెంటర్ల మాదిరిగా క్రష్ కేంద్రాలపై కసరత్తు
- మేడ్చల్ జిల్లాలో 793 అంగన్‌వాడీ కేంద్రాలు
- 1.07 లక్షల మంది లబ్ధిదారులు

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా 60 అంగన్‌వాడీ కేంద్రాలతోసహా 30 క్రష్ (బేబీ కేర్) కేంద్రాల ఏర్పాటుకు సంక్షేమ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసింది. వీటికి గ్రీన్ సిగ్నల్ లభిస్తే సంక్రాంతిలోగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది. నూతన అంగన్‌వాడీ కేంద్రాలతో సహా క్రష్ సెంటర్లను స్లమ్స్ ఏరియాలతోపాటు వెనుకబడిన ప్రాంతాలు, దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న ప్రజలు నివసించే బస్తీలు, గ్రామాలు, వాడల్లో ఏర్పాటుకు జిల్లా సంక్షేమ శాఖ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, క్రష్ సెంటర్ల ఏర్పాటుపై సర్వేను కూడా పూర్తి చేశారు. గర్భిణులు, బాలింతలతో సహా ఏడు నెలల నుంచి మూడేళ్ల పిల్లలు, అలాగే, 3 ఏళ్ల నుంచి 6 ఏళ్ల పిల్లలను గుర్తించటంతోపాటు వారి వివరాలను కూడా నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం అనుమతిస్తే కొత్తగా అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య కూడా పెరగవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అనువైన అంగన్‌వాడీల్లోనే క్రష్ సెంటర్లు..

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయనున్న క్రష్ (బేబీ కేర్) సెంటర్లను అనువైన అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొల్పేందుకు జిల్లా సంక్షేమ శాఖ చర్యలు తీసుకుంటోంది. సొంతభవనంలో విశాలమైన గదులను కలిగి ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రష్ సెంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అప్పుడే చిన్న పిల్లల సంరక్షణ(కేర్) బాగుంటుందని సంబంధిత సంక్షేమ అధికారులు యోచిస్తున్నారు. నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల్లో చిన్న పిల్లలు ఉన్న భార్యభర్తలు కార్మికులుగా లేదా పరిశ్రమలతోపాటు ఇతరాత్ర ఉద్యోగాలు చేసినప్పుడు వారి సంరక్షణ కోసం క్రష్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడగలవని పేర్కొంటున్నారు. ఇందులో పిల్లల సంరక్షణ ఉచితంగా ఉంటుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు.

గర్భిణీ,చిన్నపిల్లలకు అంగన్‌వాడీలు కీలకం

అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నపిల్లలతోసహా గర్భిణులు, బాలింతల ఎదుగుదలకు ఎంతగానో మేలు చేస్తున్నాయి. వీటి పరిధిలోని చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య. ఆరోగ్య రక్షణ చర్యలతో పాటు గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యానికి ఆరోగ్యలక్ష్మి పథకం అమలు వంటి నిర్వహణ ఉంటోంది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పాత్ర కూడా ఉంటోంది. ఒకటి నుంచి ఆరేళ్లలోపు పిల్లలు సెంటర్లకు వస్తారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కలిసి పిల్లలను ఇళ్ల వద్ద నుంచి తీసుకవస్తారు. పిల్లల చేతులు కడగటం, ఉడికించిన కోడిగుడ్లు ఇవ్వటం, అవి తిన్న తరువాత వండిన పౌష్టికాహారం పెట్టటం వంటి విధులను వారు నిర్వహిస్తారు.పసి పిల్లలు కావడంతో వారి వ్యక్తిగత శుభ్రత విషయంలో హెల్పర్లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు ఏడుస్తూ దిక్కులు చూస్తున్నప్పుడు వారిని సముదాయించాల్సిన పనులు కూడా హెల్పర్లు నిర్వహిస్తారు.

793 అంగన్‌వాడీ కేంద్రాలు...

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 793 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, ఇందులో మొత్తంగా 1,07,4 84 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 0–6 ఏళ్ల చిన్న పిల్లలు 90,361 మంది ఉండ గా, గ ర్భిణులు, బాలింతలు 17,123 మంది ఉన్నారు.

రామ్‌దేవ్ రావ్ ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు

మూసాపేట: వివేకానందనగర్ కాలనీలోని రామ్‌దేవ్‌రావ్ ఆసుపత్రిలో బాలానగర్ జోన్ పోలీస్ సిబ్బంది కోసం ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ పర్యవేక్షణలో సిబ్బందికి 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. పోలీసులు ఆరోగ్యం కోసం పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న కూకట్‌పల్లి ఏసీపీ

మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కళాకారుల కార్యవర్గం ఎన్నిక

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర నాటక సమాజ సమాఖ్య ఉపాధ్యక్షుడు సోమ అంజిరెడ్డి, ప్రచార కార్యదర్శి దుర్వాస రాజుల ఆధ్వర్యంలో సెంట్రల్‌కమిటీ ఆదేశాల మేరకు భారత వికాస్ పరిషత్‌లో మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కళాకారుల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గురకుంట మణిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ములుగు రామాచారి, ప్రధాన కార్యదర్శిగా కఠారి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా సోమర ఎర్రిస్వామి చౌదరి, కోశాధికారిగా గోగినేని ఉమామహేశ్వరరావు, సభ్యులుగా జయరాం, ఏ. వెంకటేశ్, నాగరాజులను ఎన్నుకున్నారు.

రక్తదాన శిబిరం



పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం, మాజీ కార్పొరేటర్

కూకట్‌పల్లి: సంకల్ప ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని చింతపట్ల వెంకయ్య పార్కు ఆవరణలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బాబురావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యేటా శిబిరం ఏర్పాటు చేసి రక్తాన్ని ఆసుపత్రికి అందజేయడం అభినందనీయమన్నారు. రక్తదానంతో మరోకరి ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంకల్ప ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నియోస్కిన్ బ్రాంచ్ ప్రారంభం



బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న గొట్టిముక్కల పాండురంగారావు

కూకట్‌పల్లి: మాదాపూర్‌లోని నియోస్కిన్ కొత్త బ్రాంచ్‌ను రాష్ట్ర చలన చిత్ర మండలి కార్యవర్గ సభ్యుడు, పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొట్టిముక్కల పాండురంగారావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సినీ ఆర్టిస్ట్ ప్రభాకర్, రామ్‌నగర్ బన్నీ, క్లీనిక్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళ హత్యకేసులో నిందితురాలు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్, పోలీసులు



ప్రియాంక (ఫైల్)



నిందితురాలు మంజుల

మూసాపేట: గత నెలలో కేపీహెచ్‌బీకాలనీ లోధా ఎదురుగా నిర్మానుష్య ప్రాంతంలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితురాలిని పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ సురేశ్ కుమార్ వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం, అంబం గ్రామానికి చెందిన ధర్మారం ప్రియాంక (23)ను భర్త వదిలివేయడంతో తన కూతురిని తల్లి వద్ద వదిలి 2 నెలల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చింది. కేపీహెచ్‌బీ కాలనీలో ఫుట్‌పాత్‌పై ఉంటూ వ్యభిచారం చేస్తూ రాత్రి సమయంలో అక్కడే ఉండేది. అదేవృత్తిలో ఉన్న తాండూర్‌కు చెందిన మరో మహిళ మంజుల (35) ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో అద్దె ఇంటిలో ఉంటున్నది. ఆమెతో ప్రియాంకకు పరిచయం ఏర్పడింది. ప్రియాంక 20 రోజుల కిందట తన వెండి పట్ట గొలుసులు, మట్టెలు భద్రపర్చాలని మంజులకు ఇచ్చింది. వారం రోజులుగా తన వెండి వస్తువులు తిరిగి ఇవ్వాలని మంజులను కోరగా స్పందించలేదు. గత నెల 30న మంజుల కేపీహెచ్‌బీ నుంచి స్కూటీపై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో జగద్గిరిగుట్ట నాలా వద్ద ప్రియాంక ఆపింది. తన స్నేహితులతో ప్రియాంక మంజులను బెదిరించింది. అనంతరం ఇంటికి వెళ్లి వస్తువులను తీసుకున్న ప్రియాంక తర్వాత స్నేహితులు వెళ్లిపోయారు. అయితే ప్రియాంకతో తనకు ఎప్పటికైనా ప్రాణహాని ఉంటుందని భావించి చంపేయాలని నిర్ణయించుకున్నది. పథకం ప్రకారం అదే రోజు రాత్రి ప్రియాంకకు బాగా మద్యం తాగించి, తాను మాత్రం కొంచెం తీసుకున్నది. రాత్రి 11.20 గంటల ప్రాంతంలో ప్రియాంకను స్కూటీపై ఎక్కించుకుని కేపీహెచ్‌బీలోని లోధా అపార్టుమెంట్ ఎదురుగా ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లింది. ప్రియాంకను కిందపడేసి లేజర్ బ్లేడ్‌తో గొంతు కోసింది. మృతి చెందిందని నిర్ధారించుకున్న తర్వాత అనుమానం రాకుండా ఉండేందుకు లైంగిక దాడి జరిగి చనిపోయినట్లుగా చిత్రీకరించింది. ప్రియాంక ఒంటిపై ఉన్న ప్యాంట్, బట్టలను అదే బ్లేడ్‌తో కట్‌చేసి మెడపై భాగం నుంచి ఛాతీ వరకు, మర్మాంగంపై గాట్లు పెట్టింది. అనంతరం ఇంటికి వెళ్లిపోయింది. పోలీసుల దర్యాప్తులో మంజుల ఇంటి వద్ద ఉండగా పట్టుకున్నారు. రెండు వెండి గొలుసులు, మట్టెలు, లేజర్ బ్లేడ్, రక్త మరకలతో ఉన్న చీర, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆమెను రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసులకు డీసీపీ సురేశ్‌కుమార్ రివార్డు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, కూకట్‌పల్లి సీఐ ముత్తు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో 'నేచర్‌వాక్'

రాయదుర్గం: హెచ్‌సీయూ విద్యార్థులు ఆదివారం క్యాంపస్‌లో 'టెంపుల్‌రాక్స్ పేరిట నేచర్ వాక్ నిర్వహించారు. దేశంలో విభిన్న ప్రాంతాలకు చెందిన విద్యార్థుల నడుమ స్నేహభావం పెంపొందించేందుకు ఎక్స్‌ప్లోరర్స్ ఆధ్వర్యంలో నేచర్‌వాక్, లేక్‌వాక్, రాక్ క్లైంబింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో దేవీశరన్నవరాత్రులు



అంజయ్యనగర్‌లో లలితా త్రిపురసుందరి అవతారంలో అమ్మవారు

కూకట్‌పల్లి: నియోజకవర్గవ్యాప్తంగా దేవీశరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానాలు నిర్వహించారు. పలు పార్టీల నాయకులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి యాదగిరి, రమేశ్



ఆంజనేయనగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం, మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్



సుమిత్రానగర్‌లోని శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు



రిటైల్ కూరగాయల మార్కెట్‌లో అన్నదానం చేసిన వారిని సన్మానిస్తున్న సత్యనారాయణ



శిల్పా బృందావనంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సతీశ్‌రావు



కేపీహెచ్‌బీలోని శ్రీ కనకదుర్గా దేవీ ఆలయంలో



పర్వత్‌నగర్ చౌరస్తాలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే



పర్వత్‌నగర్ చౌరస్తాలో ఎంపీ ఈటల రాజేందర్, తదితరులు



కబీర్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో ..



హస్మత్‌పేటలో అన్నదానంలో యాదగిరి,రమేశ్



పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



మూసాపేట అంబేద్కర్‌నగర్‌లో..



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు తదితరులు